DD9 వార్త
తెలుగు దినపత్రిక
మంగళవారం 03-03-2026

# ఆదివాసీల సమస్యలు పరిష్కారమె లక్షం..!!

- ఏజెన్సీలో ఆదివాసీలు చైతన్యం కావాలి..
- ఐఖ్యపోరాటాలతోనె సమ స్యలు పరిస్కారం,,,
- ములుగు జిల్లా కాంగ్రేసుసీని యర్ నేత మడెపూర్ణిమ,,,



7



# ఈ రోడ్డు పనులకు మొక్షం ఎప్పుడో..?

## సెంట్రల్ లైట్లులేక చీకటిలో తాడ్వాయి ప్రజలు..


- మసీదు సమీపంలొ పాడైన సైడు టైయిల్స్..
- అసంపూర్తిగా టైటిల్స్ పనులు
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు..
- ఏమాత్రం పట్టించు కోని హైవె అధికారులు...
- దుబారా పనులతొ లక్షలాది రూపాయలు దుర్వినియెగం..

2

ఏజెన్సీప్రాంతమైన తాడ్వాయి లొ ప్రజలకోసం సెంట్రల్ లైటింగ్స్ ఏర్పాటుచేశారు నెలరోజూలుగా వెలగడంలేదు చీకటిలోనె గ్రామస్తులు వెల్లదీస్తున్నారు లక్షలను వెచ్చించి మండలకేంద్రంలొ ప్రజలు చీకటిలొ ఉండ కూడ దని లైట్లుపెట్టించారు ప్రభుత్వ ని ధులను కాంట్రాక్టర్ దుర్విని యెగం చేసినాణ్యతలేని లైట్ల ను పెట్టారు. పొలంపనులకు వెల్లిన కూలీలు రైతులు చీకటి లొ వెల్లవలసివస్తుంది, ఇదిలా ఉండగామసీదు వద్దసైడుట్టైయిల్స్ పైఇసుకలా దూసుకెల్లి దిగబడి ఆరు నెల లు కావస్తుంది.

ఏటూరునాగారం క్రైం డిడి9వార్త ఫిబ్రవరి 28

# ఫుట్‌పాత్‌లపై వాటర్ ట్యాంకర్ల అడ్డగోలు పార్కింగ్



9

- పాదాచారుల ప్రాణాలకు ముప్పు
- పరిరక్షణ ఆదేశాలు కాగితాలకే పరిమితమా?

## జీహెచ్ఎంసీ అధికారులు
# ఆకస్మిక తనిఖీలు

- లోపాలు వెలుగులోకి
- ఫిడ్జిలో నిల్వ ఉంచిన మాంసాహార పదార్థాలు స్వాధీనం
- ల్యాబ్ టెస్ట్ కోసం తరలింపు

గోల్డెన్ ప్యాలెస్' స్టార్ హోటళ్లపై జీహెచ్ఎంసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు లోపాలు వెలుగులోకిఫిడ్జిలో నిల్వ ఉంచిన మాంసాహార పదార్థా లు స్వాధీనంల్యాబ్ టెస్ట్ కోసం తరలిం పుల్యాబ్ నివేదిక ఆధారంగా హోటల్ యజమానులపై చర్యలు తప్పవు.

8





# ఈ రోడ్డు పనులకు మొక్షం ఎప్పుడో..?

## సెంట్రల్ లైట్లులేక చీకటిలో తాడ్వాయి ప్రజలు..

- మసీదు సమీపంలో పాడైన  సైడు టైయిల్స్..
- అసంపూర్తిగా టైటిల్స్ పనులు
- కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనులు..
- ఏమాత్రం పట్టించు కోని హైవె అధికారులు...
- దుబారా పనులతో లక్షలాది రూపాయలు దుర్వినియెగం..

ఏజెన్సీప్రాంతమైన తాడ్వాయి లో ప్రజలకోసం సెంట్రల్ లైటింగ్స్ ఏర్పాటుచేశారు నెలరోజూలుగా వెలగడంలేదు చీకటిలోనె గ్రామస్తులు వెల్లదీస్తున్నారు లక్షలను వెచ్చించి మండలకేంద్రంలో ప్రజలు చీకటిలో ఉండ కూడ దని లైట్లుపెట్టించారు ప్రభుత్వ ని ధులను కాంట్రాక్టర్ దుర్విని యెగం చేసినాణ్యతలేని లైట్ల ను పెట్టారు. పొలంపనులకు వెల్లిన కూలీలు రైతులు చీకటి లో వెల్లవలసివస్తుంది, ఇదిలా ఉండగామసీదు వద్దసైడుటైయిల్స్ పైఇసుకలా  దూసుకెల్లి దిగబడి ఆరు నెల లు కావస్తుంది.

**ఏటూరునాగారంక్రైం**
**డిడి9వార్త మార్చి02**

200 మీట ర్లదా క టైల్స్ పాడై నాయి వాటి ని ఇప్పటికి మరమ్మ త్తులు చేయించలేదని ప్రజ లు,,ప్రయణికులు ఆరోపిస్తు న్నారు.సంబందిత శాఖ అధికారులు ఏమాత్రం పట్టిం చు కోవడం లేదనెవిమర్శలు వెలువెత్తుతున్నాయి,,మారుమూల గ్రామాల న్చి పట్ట ణాలకు వెల్లెప్ర జలు,,మహి ళలు,,విద్యార్థులు,,రైతులు పట్టణాలలో పనులు ముగిం చుకుని రాత్రి7,30 కి తాడ్వా యికి చేరుకుంటున్నారు సెంట్రల్ లైట్లులేక చీకట్లో మగ్గవలసి వస్తుందం టు న్నారు హైవేరోడ్డుమండల కేంద్రమైన ప్రధాన రోడ్డు మంత్రులు,,కలెక్టర్లు ఎస్పీలు ప్రయణిస్తున్న ఈరోడ్డునె పట్టించు కోవడం లేదుమార రు మూల గ్రామాల పరిస్తి థులు ఏవిధంగా ఉంటాయె తెలుస్తుందం టున్నారు, లక్షలాదిరూపాయలు దుర్వినియెగం చేస్తున్నారు ప్రజాదనం దుబారా పనులుచేస్తున్నారు.




తాడ్వాయిలోవెలగని సెంట్రల్ లైట్లు



# నేటి నుండి నాగులమ్మ మహా జాతర

- ఆదివాసీ పూజారులు ,వడ్డే లతో ఐదు రోజుల పాటు ప్రత్యేక పూజలు
- నాగులమ్మ ను తర తరాలుగా ప్రకృతి దేవత గా ఆరాధిస్తున్న ఆదివాసీ పూజారులు
- మార్చ్ 5 న నిండు జాతర,నాగులమ్మ-పగిడిద్ద రాజు ల కళ్యాణం,అగ్నిగుండాలు
- అలరించనున్న ఆదివాసీ దింసా,గుస్సాడి నృత్యాలు
- కార్య క్రమాలను వెల్లడించిన బాడిశ రామకృష్ణ స్వామి




**మంగపేట ఫిబ్రవరి 02డీడీ 9వార్త**
మంగపేట వాగొడ్డుగూడెం గ్రామపం చాయతీ పరిధి లో గల లక్ష్మీ నర్సా పూర్ గ్రామం లో శ్రీ నాగులమ్మ మహా జాతర ఐదు రోజుల పాటు గిరిజన ఆదివాసీ సాంప్రదాయ బద్ధం గా ఘనం గా నిర్వ హించ నున్నారు .ప్రతి రెండేళ్ల కోసారి పాల్గుణ శుద్ధ పౌర్ణమి ఉన్న వారం లో జాతర నిర్వహించడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీ గా వస్తుంది.పూజ కార్య క్రమ వివరాలను బాడిశ.రామకృష్ణ స్వామీజీ తెలియ జేసారు.మార్చ్ 03 న మండె మెలుగుట కార్యక్రమం తో జాతర ప్రారంభ మవుతుందని,మార్చ్ 4న బుధవారం శ్రీ నాగులమ్మ అమ్మవారిని గండోర్రె గుట్ట వద్ద ఆదివాసీ పూజారులు ప్రత్యేక పూజలు చేస్తారు,అదేసమయంలో యెర్రెట్టల గుట్ట వద్ద సడాలమ్మకు పూజలు చేసి నాగులమ్మ సడాలమ్మ అమ్మవార్లను రమణక్క పేట దగ్గర వున్న గోదావరి నది వద్ద పుణ్య స్నానాలు చేసి నాగులమ్మ ఆలయం వద్ద కు తీసుకు వొచ్చి ప్రతిష్టిస్తా రు.మార్చి 5 న నిండు జాతర.అందులో భాగంగా సాయంత్రం 3 గంటలకు రాజుపేట సెంటర్ నందు పాలమాకు వొర్రె నుండి తీసుకువచ్చిన కంక వనం( వనదేవత) కు శ్రీ నాగులమ్మ అమ్మవారికి ఎదురుకోలు కార్య క్రమాన్ని నిర్వహిస్తారు. రాత్రి 12:05 నిమిషాలకు శ్రీ నాగులమ్మ అమ్మవారికి పగిడిద్ద రాజులకు కళ్యాణాన్ని యాశాస్త్రోక్తం గా గిరిజన ఆదివాసీ సాంప్ర దాయ బద్ధంగా నిర్వహిస్తారు.జాతర లో ముఖ్య ఘట్టం అగ్నిగుండాల కార్యక్రమం. తెల్ల వారు జామున 3 గంటల సమయం లో నాగులమ్మ తల్లి ఉపాసకులు బాడిశ రామకృష్ణ స్వామి లోక కళ్యాణం కోసం అగ్ని గుండాలలో నడవడం జరుగుతుంది. మార్చి 6 న అమ్మవారికి భక్తులు మొక్కులు చెల్లించుట జరుగుతుందని,మార్చి 7 న అమ్మవార్లు తిరిగి వనప్రవేశం చేయడం జాతర ముగుస్తుందని తెలిపారు.

# గాదె ఇన్నారెడ్డి గారిని పరామర్శించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి

**జనగామ మార్చి 1(డిడి 9 వార్త )**
జఫర్ గడ్ మండలం సాగరం గ్రామంలో మా ఇల్లు ఆశ్రమం వ్యవ స్థాపకులు గాదె ఇన్నారెడ్డి తండ్రి గాదె సోలామాన్ రెడ్డి మరణించగా మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మె ల్యే కడియం శ్రీహరి ఆయన పార్థివా దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. గాదె ఇన్నారెడ్డి గారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. నెల రోజుల వ్యవధిలోనే తల్లిదండ్రులు ఇద్దరినీ కోల్పో వడం అత్యంత బాధాకరమని తెలిపారు. ఇలాంటి కష్ట సమయంలోనే మనోధై ర్యాన్ని కోల్పోకూడదని ధైర్యం చెప్పారు. సొలొమాన్ రెడ్డి గారి పవిత్ర ఆత్మకు ఆ భగవంతుడు శాంతి చేకూర్చాలని ప్రా ర్థించారు.

ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కోదండ రాంరెడ్డి స్థానిక సర్పంచులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పా ల్గొన్నారు.




# రెవెన్యూ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి వేడుకలు

- అంతర్గాం తహశీల్దార్ తూమూ రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో నిర్వహణ.

**డిడి9వార్త / పెద్దపల్లి మర్చి 3:**
పెద్దపల్లి జిల్లా అంతర్గా మండలం మండల తహశీల్దార్ కార్యాలయంలో మాజీ స్పీకర్ దుద్దిళ్ళ శ్రీపదరావు జయంతి వేడుకలు ని అంతర్గం తహశీ ల్దార్ తూ మూ రవీందర్ పటేల్ నిర్వహిం చడం జరిగింది. అనంతరం తహశీల్దార్ తూము రవీందర్ పటేల్ ఆయన చిత్ర పటాని పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రవీందర్ పటేల్ మాట్లాడుతూ ప్రజాస్వా మ్య విలువలకు కట్టుబడి శాసనసభ గౌ రవాన్ని కాపాడిన ఆదర్శ నాయకుడిగా ఆయన నిలిచారని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం నుంచి పలుమార్లు ఎమ్మె ల్యేగా గెలిచి ప్రజలకు అంకితభావంతో సేవలందించారని తెలిపారు. స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ నిష్పక్షపాత ధోరణితో ప్రత్యేక గుర్తింపు పొందారని కొనియాడారు.యువత ఆయన జీవితా న్ని ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుకు రావాలని నాయకులు పిలు పునిచ్చారు. శ్రీపాదరావు ఆశయాలు, సిద్ధాంతాలు సమాజానికి మార్గదర్శకం గా నిలవాలని ఆకాంక్షిస్తూ, దేశం గర్విం చదగ్గ నాయకుడు మన ప్రాంతానికి చెందినవారు కావడం గర్వకారణమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహశీ ల్దార్ తూము రవీందర్ పటేల్, డిప్యూటీ తహశీల్దార్ మల్యాల తిరుపతి, సీనియర్ అసిస్టెంట్ త్రివేణి ,గిర్ధవార్ గుంట రమేష్, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఆపరేటర్ వేణు, జి పి ఓ,లు పోచయ్య, సుమలత శంకర్ స్వామి, వినోద, శ్రీనివా స్ ,రెవెన్యూ సిబ్బంది అంజయ్య, ఓదల్ తదితరులు పాల్గొన్నారు.






## మరుగు నీటి ముంపులో టీచర్స్ కాలనీ – వార్తపై స్పందించిన కార్పొరేటర్లు

- డీడీ9వార్త, తెలుగు దినపత్రిక కథనాలపై స్పందన
- మేయర్, కమిషనర్ దృష్టికి సమస్య తీసుకెళ్తామన్న హామీ

**డిడి9 వార్త / రామగుండం మార్చి 02:**
మరుగు నీటి ముంపులో టీచర్స్ కాలనీ అంటూ మన తెలంగాణ, డీడీ9వార్త, తెలుగు దినపత్రికల్లో వచ్చిన వార్తలపై వెంటనే స్పందిం చిన 48వ డివిజన్ కార్పొరేటర్ నిర్మల తిరుపతి మరియు 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్ టీచర్స్ కాలనీలో పర్య టించారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దలు, స్థానిక నివాసితులతో మాట్లాడి మరుగు నీటి సమస్య తీవ్ర తను తెలుసుకున్నారు. డ్రైనేజీ నీరు నిలిచిపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు కార్పొరేటర్ల దృష్టికి తీసుకు వచ్చారు.ఈ సమస్యను తక్షణమే ఈరోజే మేయర్, కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి, అతి త్వరలో శాశ్వత పరిష్కారం చూపే విధంగా ప్రయ త్నం చేస్తామని కార్పొరేటర్లు హామీ ఇచ్చారు. టీచర్స్ కాలనీ సమస్యకు త్వరలోనే పరిష్కారం లభించేలా చర్యలు తీసుకుంటామని వారు స్పష్టం చేశారు.






## రక్తదాత కొత్తపల్లి పోషన్న 36 సార్లు రక్త దానం

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
కొత్తపల్లి పోషన్న (ఎస్ఎ ఇంగ్లీష్ )పి ఎం శ్రీ జెడ్పిహెచ్ఎస్ రాజుపేట, మంగపేట మండలం ములుగు జిల్లా లో పనిచేస్తున్నాను నా యొక్క రక్తం బి నెగిటివ్, నేను 2001 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరం ఒకసారి రక్తదానం చేసేవాడిని. కరోనాకాలం నుండి రక్తం యొక్క అవసరం పెరిగి అత్యవసర పరిస్థితిలో క్యాంపు లలో ఫోన్ చేసిన వారికి రక్తదానం చేస్తూ వస్తున్నాను కరోనాకాలం నుండి సం వత్సరానికి మూడు నుండి నాలుగు సార్లు చేస్తూ వస్తున్నాను. ఇప్పటికీ 36 సార్లు చేయడం జరిగింది. రక్తదా నం చేయడం అనేది చాలా మందిలో భ్రమలు నెలకొన్నాయి. అలాంటిదేమీ లేదు. రక్తదానం చేయడం వల్ల పాతర క్తం పోయి కొత్త రక్తం వస్తుంది. రక్తంలో కొవ్వు శాతం తగ్గుతుంది. గుండెపోట్లు తగ్గుతాయి. మనిషి యొక్క ఆక్టివ్ నెస్ పెరుగుతుంది. సాధారణ ఆరోగ్యవం తుడు 18 సంవత్సరాల నుండి 60 సంవత్సరాల వరకు సంవత్సరానికి మూడు లేదా నాలుగు సార్లు రక్తదానం చేయవచ్చు.

## చిన్నపెండ్యాల గ్రామాన్ని దత్తత తీసుకున్న కేంద్ర మంత్రి G. కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలు





జనగామ జిల్లా, చిల్పూర్ మండలం చిన్నపెండ్యాల గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి సర్పంచ్‌గా గెలిచిన దివ్యాంగురాలైన తిరుపతమ్మని అభినందిస్తూ, గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించిన కేంద్ర మంత్రి G. కిషన్ రెడ్డికి బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, కాంటెస్టెడ్ ఎమ్మెల్యే, మాజీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మరియు స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ పేరామాండ్ల వెంకటేశ్వర్లు (వెంకన్న) హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దివ్యాంగురాలైన తిరుపతమ్మ గారి విజయానికి కేంద్ర మంత్రి నుండి అభినందనలు మరియు గ్రామ దత్తత ప్రకటన చిన్నపెండ్యాల అభివృద్ధికి కొత్త దిశానిర్దేశం అవుతుందని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి, తాగునీరు, రహదారులు, విద్య,ఆరోగ్య రంగాల్లో పురోగతి సాధించేందుకు ఇది కీలక అడుగు అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చిన్నపెండ్యాల గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కేంద్ర మంత్రి గారి సహకారం కొనసాగాలని కోరుతూ, గ్రామ ప్రజల తరపున ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.




## గ్రామసభ సమీక్ష నిర్వహించిన గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

కాశిందేవిపేట గ్రామ సర్పంచ్ వాంకుడోత్ నిరోషా అమర్ సింగ్ గారి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించగా ముఖ్య అతిథులుగా హాజరై విద్యావ్యవస్థ పైన ఆర్థిక వ్యవస్థ పైన విద్యుత్ వ్యవస్థ పైన డ్రైనేజీ సిస్టం పైన వ్యవసాయ శాఖ పైన ఆరోగ్యశాఖ పైన మరియు ఇతర అంశాల పైన సమీక్ష నిర్వహించి ప్రజలకు వివరించారు మరియు ప్రజల సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. అలాగే ఊరిలో సీసీ కెమెరాలు ఏర్పాటు మరియు యువతకు గ్రంథాలయం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంతోష్ గారు, అన్ని శాఖల అధికారులు, ఉప సర్పంచ్ సుదర్శన్ గారు, వార్డు సభ్యులు కట్ల స్వామి గారు, సలేందర్ రావు గారు, మంజుల గారు, వసంత గారు, రంజిత్ గారు, అమర్ సింగ్ గారు, కవిత గారు, రాజేందర్ గారు, జ్యోతి గారు, గ్రామ ప్రజలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

### మణుగూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో

# ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు..

- **పేషెంట్లకు అందుతున్నవైద్య సేవలను సమీక్షించిన పాయం..**
- **పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం కట్టుబడి ఉందని భరోసా..**



**మణుగూరు. మార్చి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం నాడు ఆకస్మికంగా సందర్శించారు.ఆసుపత్రిలో పేషెంట్లకు అందుతున్న వైద్య సేవలను సమీక్షించిన ఎమ్మెల్యే మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలని వైద్యశాఖ అధికారులకు సూచించారు. ప్రతి ఒక్క రోగిని స్వయంగా పలకరించి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలను, ఇటీవల ప్రసవించిన తల్లులను కలిసి వారికి అందుతున్న వైద్య సేవలపై వివరాలు తెలుసుకున్నారు. అనంతరం తాజాగా జన్మించిన శిశువును ఆశీర్వదించారు.

అనంతరం OP విభాగం, ల్యాబ్‌ను పరిశీలించి అందుబాటులో ఉన్న సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. ఆసుపత్రిలోని బీపీ పరికరంతో స్వయంగా బీపీ పరీక్ష చేయించుకుని సిబ్బందితో మాట్లాడారు. పేషంట్ల సౌకర్యార్థం అదనంగా లైట్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందేలా కట్టుదిట్టమైన పర్యవేక్షణ కొనసాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు.ప్రజల ఆరోగ్యం పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఎలాంటి లోపాలు ఉన్నా వెంటనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో... మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కోర్స ఆనంద్, సమితి సింగారం ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, లంక మల్లారం సర్పంచ్ పూణెం రమేష్ ,గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, గుట్ట మల్లారం ఉప సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

- **పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పూర్తి చేయాలి**
- **జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రజావాణి లో వచ్చిన దరఖాస్తుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేసేవిధంగా చూడాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు రెవెన్యూ సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 59 దరఖాస్తు రాగా వాటిలో భూ సమస్యలు 14, ఇందిరమ్మ ఇండ్లు 14, పెన్షన్ 14, ఉద్యోగల కల్పన 04, ఇతర శాఖలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు అందాయి.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు వారి స్థాయిలో ప్రతి దరఖాస్తును పరిష్కరించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి దరఖాస్తు పై విచారించి సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖల వారీగా దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, పెండింగ్ వంటి అంశాలను సమీక్షిస్తానని తెలిపారు. దరఖాస్తులను తమ వద్ద పెండింగ్లో ఉంచవద్దని అన్నారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మండల ప్రత్యేక అధికారులు, ఎంపి డి ఓ లు, ఎంపి ఓ లు, హౌసింగ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు అయిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసుకునే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లు స్లాబ్ లెవెల్ పూర్తి అయిన ఇళ్లను వెంటనే మిగతా పనులు పూర్తి అయ్యేలా చూడాలని సంబంధిత అధికారులు ఫీల్డ్ విజిట్ చేసి గృహ ప్రవేశానికి సిద్ధం చేసేలా చూడాలని అధికారులను ఆదేశించారు. అన్ని పనులు పూర్తయిన ఇండ్లను వారానికి 10 చొప్పున గృహప్రవేశ కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకటేష్, జిల్లా అధికారులు, మండలాల తహసీల్దార్లు, ఎంపీడీవోలు, ఎంపిఓ లు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### మణుగూరు బయ్యారం ప్రధాన రహదారికి

# ₹50 లక్షల తో మరమ్మత్తు పనులు ప్రారంభం..

- **రహదారి పనులను ప్రత్యక్షంగా పరిశీలించిన ఎమ్మెల్యే పాయం.**
- **రోడ్డు పనులను నాణ్యతతో వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం.**



**మణుగూరు.మార్చి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక నియోజకవర్గ పరిధిలోని మణుగూరు నుండి భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (బీటీపీఎస్) మీదుగా బయ్యారం క్రాస్ రోడ్ వరకు ఉన్న ప్రధాన రహదారి గుంతలతో ప్రమాదకరంగా మారిన నేపథ్యంలో రూ.50 లక్షల వ్యయంతో చేపట్టిన మరమ్మతు పనులను రామానుజవరం గ్రామం వద్ద ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సోమవారం ప్రత్యక్షంగా పరిశీలించారు. గత కొద్ది నెలలుగా ఈ రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వాహనదారులు, ద్విచక్ర వాహనదారులు, స్కూల్ బస్సులు, విద్యార్థులు మరియు ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రత్యేక కృషితో నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభించారు. పనులు నాణ్యతతో, వేగంగా పూర్తి చేయాలని అధికారులకు మరియు కాంట్రాక్టర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో... మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, కోర్స ఆనంద్, తమ్మిశెట్టి సాంబ, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ రహదారి మరమ్మతు పూర్తయితే మణుగూరు ప్రాంత ప్రజలకు, బీటీపీఎస్ ఉద్యోగులకు, విద్యార్థులకు సురక్షితమైన ప్రయాణ సౌకర్యం కలగనుంది.

# రాజకీయల్లోకి అన్నల అగ్రనేతలు,,!!

- నేడె రాహుల్ గాంధితో మావోయిస్టు అగ్రనేతలభేటీ,,,
- సాదరంగా ఆహ్వానం పలుకిన ముఖ్యమంత్రి,,,
- హైద్రాబాద్ లొ కీలకభేటి జరుగనున్నదా,,?
- ఆశక్తిని గొలుపె విధంగాసాగనున్న చర్చలు,,,
- కాంగ్రేసులోకి చేరనున్నట్లు ఈభేటికి రాహుల్ రావడం,,,
- దేశవ్యాప్తంగక అందరిచూపు అన్నల చర్చలవైపునే,,,



**ఏటూరునాగారం క్రైం**
**డిడి9 వార్త మార్చి 02**

దేశవ్యాప్తంగా సంచలనమైన అన్నల అగ్రనేతలు లొంగిపొయిన విషయం తెల్సిందె, నేడు హైద్రాబాదులోని ఓ ముఖ్యమైన ప్రదేశంలొ ఈచర్చలకు వేదికకానుంది ముఖ్యమంత్రితొ జరిగినచర్చల నాలుగూరోజులలోనే కాంగ్రేసుపార్టీ కేంద్రవ్యవహారాల నేత రాహుల్ గాంధిని కలువాలని మావొయిస్టు కేంద్రపొలిట్ బ్యూరొ నేత దేవ్ జి అద్వర్యంలొ మిగతావాల్లు కోరుకోవడం సంచలనంగా మారింది రాష్టరాజకీయలను కాకుండా దేశరాజకీయలను మలుపుతిప్పె అంశంగా మారింది రాహుల్ గాంధితొ భేటికావడం వెనుక అంతర్యం కాంగ్రేసులోకి చేర్చుకోవడమా? లేక మావొయిస్టు అగ్రనేతలు చేరడమా అందుకోసమె ఈచర్చలకు హైద్రాబాద్ వేదికకానుంది అంటున్నమేథావులు,, రాజకీయ విశ్లోషకులు అభిప్రాయపడుతున్నారు,,

**నేడు రాహుల్ గాంధితొ మావొయిస్టులు భేటి,,?**

కాంగ్రేసుపార్టీవ్యవహారాల ముఖ్యులు హైద్రాబాద్ చేరుకున్నారు కాంగ్రేసు నాయకులు,,కార్యకర్తలశిక్షనతరగతులు నడుస్తున్నాయి వీటన్నింటినీ రాహుల్ గాంధీ మరొకముఖ్యులు మల్లిఖార్జునకార్గే కూడవెంటవస్తున్నారు మావొయిస్టు అగ్రనేతలు దేవ్ జి ఆద్వర్యంలొ ఈచర్చలు సాగనున్నాయి,,దేశం నలుమూలల నుంచి ఈచర్చలపైనే దృష్టిపెట్టారు ఏవిధంగా జరుగనున్నాయె రాహుల్ గాంధధీ ఏ విధంగా స్పందిస్తారొ మావొయిస్టులు ఆయన ముందుంచె ముఖ్యమైన అంశాలను పరిగణలోకి తీసుకుంటారా? తీసుకున్నట్లయితె ఆ బరువుగా తెలంగాణా ముఖ్యమంత్రి భుజాలపైనె ఉండబోతుందా? అనేది ఆశక్తిని గొలుపుతుంది,,ఎందుకంటె బిజెపి ఆపరేషన్ కగార్ తొ మావొయిస్టులపై యుద్దంచేస్తు ఎన్ కౌంటర్లు చేపిస్తు చాలామందిని హతమార్చించింది ఆగ్రహంతొ ఉన్నారు కాబట్టి కాంగ్రేసువైపె బలంగా మొగ్గుచూపుతున్నారు అందుకె రాహుల్ గాంధితొ చర్చలకు సిద్దమయ్యారు,

**ఈచర్చలు ఓకటెరోజా ,,ఎన్ని రోజులొ,,,?**

ఈచర్చలు ఓకటెరోజా ఎన్నిరోజులు అనేదెతెలవాల్సి ఉంది, ఓకరోజె ఏవిధంగా ఉంటుంది ఓకవైపున కాంగ్రేసునాయకుల శిక్షనతరగతులు నడుస్తున్నాయి వాటినిపరశీలించుటకు వచ్చారు, కాంగ్రేసునాయకుల శిక్షణాతరగతులలొ దిశ,,నిర్దేశించనున్నారు, ఏ విషయమైంది సోమవారం రాత్రికి తేనె అవకాశం ఉంది,



## అర్జీ–1లో ఘనంగా మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు

- జీఎం కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమానికి ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరు

**డిడి9 వార్త / రామగుండం మార్చి 02:**

అర్జీ-1 పరిధిలోని జీఎం కార్యాలయ సమావేశ మందిరంలో మాజీ శాసన సభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓ టు జీఎం చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ..., మంథని నియోజకవర్గ వాస్తవ్యులు, ధన్వాడ గ్రామానికి చెందిన దుద్దిళ్ల శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్‌గా విధులు నిర్వహిస్తూ శాసనసభను క్రమబద్ధంగా నడిపిన ఘనత సాధించారని అన్నారు. సభ్యుల మధ్య న్యాయంగా వ్యవహరిస్తూ, స్పీకర్‌గా మంచి పేరు ప్రతిష్టలు సంపాదించారని తెలిపారు.

సభా నియమాలు, ప్రజాస్వామ్య విలువలను కాపాడటంలో ఆయన ఎనలేని కృషి చేశారని, ప్రజల మనిషిగా శాంత స్వభావంతో, నిష్పక్షపాత నిర్ణయాలు తీసుకుంటూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేసిన నాయకుడిగా గుర్తుండిపోయారని పేర్కొన్నారు. శాసనసభ గౌరవాన్ని నిలబెట్టిన వ్యక్తిగా ఆయన చేసిన సేవలు ఆంధ్రప్రదేశ్ శాసనసభ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థకు ఆయన అందించిన సేవలు తరతరాలకు ఆదర్శంగా నిలుస్తాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జీఎం ఆఫీస్ ఫిట్ సెక్రటరీ ఇ. రాజు, సీఎంఓఏఐ ప్రతినిధి శ్రావణ్ కుమార్, డీజీఎం ఫైనాన్స్ ధనలక్ష్మి భాయి, సీనియర్ పీఓ హనుమంతరావు, జీఎం కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర రాజకీయాల్లో చిరస్మరణీయుడు.. అజాత శత్రువు శ్రీపాదరావు : రామగుండం పోలీస్ కమిషనర్

- దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలు రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహణ



**డిడి9 వార్త / రామగుండం మార్చి 02:**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 89వ జయంతి వేడుకలను రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని మంథని నియోజకవర్గం నుండి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన శ్రీపాదరావు అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆయన సర్పంచ్‌గా, సమితి ఉపాధ్యక్షుడిగా, ఎల్ఎంబీ బ్యాంకు చైర్మన్‌గా వివిధ పదవుల్లో సేవలందించారని పేర్కొన్నారు.1983 సంవత్సరం నుండి వరుసగా మూడుసార్లు మంథని ఎమ్మెల్యేగా విజయం సాధించిన ఆయన ప్రజా సేవలో ప్రత్యేక గుర్తింపు పొందారని అన్నారు.1999 ఏప్రిల్ 13న మహదేవపూర్ మండలం అన్నారం సమీపంలో అప్పటి పీపుల్స్ వార్ నక్సలైట్లు ఆయనను హత్య చేసిన విషయాన్ని గుర్తుచేశారు.

సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి శాసనసభ్యుడిగా, అనంతరం శాసనసభ స్పీకర్‌గా బాధ్యతలు చేపట్టి ఆ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు. రాష్ట్రానికి ఎనలేని సేవలందించిన మహనీయుడిగా, రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా ఆయన పేరు చిరస్మరణీయంగా నిలిచిపోయిందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ (అడ్మిన్) కె. శ్రీనివాస్, గోదావరిఖని ఏసీపీ మడత రమేష్, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాస్, ఏఓ శ్రీనివాస్, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, సీసీ హరీష్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మేడారం రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్‌లో వాజేడు విద్యార్థి రామచంద్ర రెడ్డి డబుల్ మెడల్స్

**వాజేడు ఫిబ్రవరి2 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా మేడారంలో ఘనంగా నిర్వహించిన 8వ రాష్ట్ర స్థాయి కరాటే టోర్నమెంట్ క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించింది. ఈ పోటీలలో రాష్ట్రం నలుమూలల నుంచి వచ్చిన కరాటే క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. సూర్య షోటోకాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో మేడారం కళ్యాణ మండపంలో జరిగిన ఈ టోర్నమెంట్‌లో వాజేడు గ్రామానికి చెందిన విద్యార్థి పెనుమల్ల రామచంద్ర రెడ్డి విశేష ప్రతిభ కనబరిచాడు.

ప్రస్తుతం జెడ్పీ హై స్కూల్ వాజేడు లో 8వ తరగతి చదువుతున్న రామచంద్ర రెడ్డి అండర్-17 విభాగంలో స్పారింగ్ (స్పారింగ్) పోటీలో ద్వితీయ స్థానం సాధించి సిల్వర్ మెడల్ గెలుచుకున్నాడు. అలాగే కటా విభాగంలో తృతీయ స్థానం సాధించి కాంస్య పతకం అందుకున్నాడు. కఠిన సాధన, క్రమశిక్షణతో ఈ విజయాన్ని సాధించిన రామచంద్ర రెడ్డి గ్రామం, పాఠశాలకు గర్వకారణంగా నిలిచాడు.

ఈ విజయానికి అతని గురువు మాస్టర్ నల్లెబోయిన సర్వేశ్వర్ రావు (బ్లాక్ బెల్ట్ - 4వ డాన్) అందించిన కఠిన శిక్షణ, మార్గదర్శకత్వం ప్రధాన కారణమని క్రీడా వర్గాలు పేర్కొన్నాయి. అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహం కూడా విద్యార్థి ప్రతిభను వెలికితీయడంలో కీలకంగా నిలిచింది.

రామచంద్ర రెడ్డి సాధించిన విజయంపై గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు, సహ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో జిల్లా, రాష్ట్ర స్థాయిని దాటి జాతీయ స్థాయిలో కూడా మరిన్ని పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ విజయం వాజేడు మండలంలో క్రీడా రంగానికి మరింత ప్రేరణనిస్తుందని స్థానిక క్రీడాభిమానులు అభిప్రాయపడ్డారు.

## మహిళా సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో డిప్యూటీ మేయర్ కి ఘనంగా సన్మానం

**డిడి9వార్త / రామగుండం మర్చి 3:**

ఈరోజు రామగుండం కార్పొరేషన్ లోని 57వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన మహిళా సంఘాల సమైక్య మహిళలు అందరూ కలిసి స్థానిక మహిళా భవన్ లో మన ప్రియతమ రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ ని పుష్ప గుచ్చం ఇచ్చి, శాలువాతో సత్కరించినారు. అనంతరం ఎల్లయ్య మాట్లాడుతూ మహిళా సంఘాల అభివృద్ధికి తమ వంతు నుండి సహాయ సహకారాలు అందిస్తానని మహిళలకు హామీ ఇవ్వడం జరిగింది. డిప్యూటీ మేయర్ ఇచ్చిన హామీకి మహిళలు ఆనందం వ్యక్తం చేసినారు. రామగుండం డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య యాదవ్ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేసినారు.





## ప్రైవేట్ టీచర్ల సమస్యలపై చర్చ

**జనగామ, మార్చి 01(డిడి9 వార్త )**

తెలంగాణ ప్రైవేట్ టీచర్స్ పోరం (TPTF) జనగామ జిల్లా కార్యాలయంలో ఆదివారం రోజు జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్ పాషా అధ్యక్షత వహించగా, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

సమావేశంలో ప్రైవేట్ టీచర్లు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు EPF మరియు ఇన్సూరెన్సు ముఖ్యంగా వేతనాల సమస్య, ఉద్యోగ భద్రత, ప్రభుత్వ పథకాల అమలు క్వాలిఫైడ్ టీచర్స్ మాత్రమే తీసుకోవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారం కోసం సమిష్టిగా పోరాటం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.

అదేవిధంగా, రమజాన్ మాసాన్ని పురస్కరించుకుని కొంతమంది దాతల సహాయంతో ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రైవేట్ టీచర్లకు రమజాన్ కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం టీచర్లలో ఆనందాన్ని కలిగించింది. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు మహమ్మద్ యాకుబ్ పాషా, వర్కింగ్ ప్రెసిడెంట్స్ సాయిరాం, సునీల్, జాయింట్ సెక్రటరీ నాజియా సుల్తానా, సమీన్, ఆఫీస్, మీడియా ఇంచార్జి మహమ్మద్ నిజాముద్దీన్, అధికార ప్రతినిధులు యాదగిరి, ప్రవీణ్, కల్చరల్ ఇంచార్జి ఆసియా, నబీల పాల్గొన్నారు.



## లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా పరిశీలించిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ...

**అశ్వరావుపేట:మార్చి02 (డిడి 9 వార్త)**

దమ్మపేట మండలం లింగాలపల్లి ప్రభుత్వ పాఠశాలను గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆకస్మికంగా సందర్శించారు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పాఠశాలలో నేరుగా తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థులతో మాట్లాడారు ఏ తరగతి చదువుతున్నారు భవిష్యత్తులో ఏమవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారో తెలుసుకున్నారు కొంతమందిని పాఠాలు చదివిస్తూ మరికొంతమందిని ప్రశ్నలు అడిగి వారి శక్తిని పరిశీలించారు పిల్లలు ధైర్యంగా సమాధానాలు చెప్పడం పట్ల ఎమ్మెల్యే గారు సంతోషం వ్యక్తం చేశారు ఈ పాఠశాలలో ఎమ్మెల్యే గారి శ్రీమతి వరలక్ష్మి గారు ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్న సందర్భంలో కూడా ప్రత్యేకత ఏమాత్రం చూపకుండా సాధారణంగానే పాఠశాల పనితీరును పరిశీలించారు అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడుతూ బోధన విధానం విద్యార్థుల హాజరు శాతం పాఠశాలలో వసతులు తదితర విషయాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్య నాయకులు, గ్రామస్తులు, కార్యకర్తలు మొదలైన వారు పాల్గొన్నారు.

# కొత్వాల్ గూడాలో అక్రమ రెడీమిక్స్ ప్లాంట్లపై దాడి

- **తహసీల్దార్ రవీందర్ దత్, విజిలెన్స్ అధికారుల ఆదేశాలతో**
- **నోటీసులు జారీ చేసి సీజ్ చేసిన రెవిన్యూ అధికారులు**
- **రెడీమిక్స్ ప్లాంట్లపై 'సీజ్ డ్రామా'నా.?**
- **గతంలో మూసివేసినవే మళ్లీ యథావిధిగా**



**రాజేంద్రనగర్ మార్చి 02 డిడి 9 వార్త**

శంషాబాద్ మండల పరిధిలోని కొత్వాల్‌గూడ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెడీమిక్స్ ప్లాంట్లపై రెవెన్యూ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు తహసీల్దార్ రవీందర్ దత్ ఆదేశానుసారం రంగంలోకి దిగి అక్రమంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న ప్లాంట్లకు నోటీసులు జారీచేసి రెవిన్యూ అధికారులు సీజ్ చేశారు. అనుమతులు లేకుండా,కాలుష్య నియంత్రణ నిబంధనలు పాటించకుండా ప్లాంట్లు నడుస్తున్నాయని ప్రాథమికంగా గుర్తించినట్లు పేర్కొన్నారు.తహసీల్దార్ మాట్లాడుతూ. ఈ ప్లాంట్ల కార్యకలాపాల వల్ల పరిసర గ్రామాల్లో దుమ్ము,శబ్ద కాలుష్యం పెరిగిందని స్థానికులు పలుమార్లు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. తనిఖీల సందర్భంగా సంబంధిత యాజమాన్యాలు సరైన పత్రాలు చూపించలేకపోయారని,దీంతో నిబంధనల ఉల్లంఘనపై తక్షణ చర్యగా సీజ్ చేయడం జరిగిందన్నారు. అక్రమ కార్యకలాపాలకు పాల్పడితే ఎవరినీ ఉపేక్షించబోమని, తిరిగి నిబంధనలు ఉల్లంఘిస్తూ ప్లాంట్లు నడిపితే మరింత కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొత్వాల్‌గూడలో జరిగిన ఈ చర్యలు మండల వ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి.

**రెడీమిక్స్ ప్లాంట్లపై 'సీజ్ డ్రామా'నా.?**

గతంలో మూసివేసినా మళ్లీ యాధావిధిగా కొనసాగింపు శంషాబాద్ మండల పరిధిలోని కొత్వాల్‌గూడ గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న రెడీమిక్స్ ప్లాంట్లపై మరోసారి సీజ్ చర్యలు చేపట్టినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. తహసీల్దార్ రవీందర్ దత్ విజిలెన్స్ అధికారుల ఆదేశాల మేరకు రెవిన్యూ అధికారులు నోటీసులు జారీ చేసి ప్లాంట్లను సీజ్ చేసినట్లు తెలిపారు. అయితే గ్రామస్థులు మాత్రం ఈ చర్యలపై తీవ్ర అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. గతంలో కూడా సీజ్ చేసినట్లు ప్రకటించిన ప్లాంట్లు కొద్ది రోజుల్లోనే యథావిధిగా కార్యకలాపాలు ప్రారంభించాయని వారు ఆరోపిస్తున్నారు. "నోటీసులు ఇచ్చి, బోర్డు కట్టి, ఫోటోలు తీసి వెళ్లిపోతున్నారు. రెండు రోజులకే మళ్లీ యంత్రాలు గర్జిస్తున్నాయని స్థానికులు విమర్శిస్తున్నారు.

కాలుష్య నియంత్రణ నిబంధనలు, భూవినియోగ అనుమతులు, భద్రతా ప్రమాణాలు వంటి అంశాల్లో స్పష్టత లేకపోయినా, తూతూ మంత్రంగా నోటీసులు ఇచ్చి నామమాత్రపు సీజ్ చర్యలకే అధికారులు పరిమితమవుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్లాంట్ల కార్యకలాపాల వల్ల దుమ్ము,శబ్ద కాలుష్యం పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, అయినా కఠిన చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. "సీజ్ అంటే నిజంగా మూసివేతా.? లేక కేవలం కంటితుడుపు చర్యలా.?అన్న ప్రశ్నలు గ్రామంలో వినిపిస్తున్నాయి.

ఈ నేపథ్యంలో ఉన్నతాధికారులు స్వయంగా దర్యాప్తు చేసి, గతంలో సీజ్ చేసిన ప్లాంట్లు ఎలా మళ్లీ ప్రారంభమయ్యాయో విచారించాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. నిజమైన కట్టుదిట్టమైన అమలు లేకపోతే అక్రమ కార్యకలాపాలు ఆగవని ప్రజలు స్పష్టం చేస్తున్నారు.

# ప్రగళ్లపల్లిలో రక్తదాన శిబిరం రెడ్‌క్రాస్‌కు 25 యూనిట్ల రక్తం అందజేత

**వాజేడు, మార్చి 2 (డీడీ9 వార్త):**

ములుగు జిల్లా వాజేడు మండలంలోని మురుమూరు గ్రామపంచాయతీ పరిధిలోని ప్రగళ్లపల్లి గ్రామంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. చేయూత స్వచ్ఛంద సంస్థ, మదర్ థెరిసా చారిటబుల్ ట్రస్ట్, దూలపురం అటవీ శాఖ, అటవీ సిబ్బంది, ప్రగళ్లపల్లి యువత, గ్రామస్థుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ శిబిరం ద్వారా రెడ్‌క్రాస్ సొసైటీకి 25 యూనిట్ల రక్తాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమానికి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ బడే నాగజ్యోతి ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వచ్ఛంద సంస్థలు, మదర్ థెరిసా ట్రస్ట్, అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ రక్తదాన కార్యక్రమం అత్యవసర పరిస్థితుల్లో ఎంతో మందికి ప్రాణరక్షణగా నిలుస్తుందని అన్నారు. రక్తదానం ప్రాణ దానం అని, ఇలాంటి సేవా కార్యక్రమాల్లో భాగస్వామ్యం కావడం సంతోషకరమని పేర్కొన్నారు.




ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మడకం సుభద్ర, మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు సంతోష్, ఆదిలక్ష్మి, లలిత, దూలపురం ఫారెస్ట్ రేంజ్ సిబ్బంది, మదర్ థెరిసా ట్రస్ట్ ప్రతినిధి కొప్పుల మురళి పాల్గొన్నారు. అలాగే గ్రామస్థులు భాను ప్రకాష్, మాణికుమార్, రక్షిత్, వేణు, రామకృష్ణ, అనిల్, మాధవ్, నరేష్, దిలీప్, గాంధీ, ప్రశాంత్, జగదీష్, జనార్ధన్, రవి తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అభివృద్ధి ప్రదాత, అజాత శత్రువు మాజీ సభాపతి శ్రీపాదరావు

- **శ్రీపాదరావు జయంతి సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఘన నివాళులు**

**డిడి9 వార్త / రామగుండం మార్చి 02:**

అభివృద్ధి ప్రదాతగా, రాష్ట్ర రాజకీయాల్లో అజాత శత్రువుగా పేరు తెచ్చుకున్న మాజీ శాసనసభ సభాపతి స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు అని రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి అన్నారు. సోమవారం శ్రీపాదరావు జయంతి సందర్భంగా రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం మేయర్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన శ్రీపాదరావు గారు చేసిన సేవలను, ఆయన పనితీరును తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, నాటి ముఖ్యమంత్రి ఎన్.టి.రామారావు కూడా కొనియాడారని గుర్తు చేశారు. సర్పంచ్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి శాసనసభ సభాపతి స్థాయికి చేరుకున్న గొప్ప నాయకుడు మన జిల్లా వాసి కావడం గర్వకారణమని అన్నారు. ఆయన సేవలకు గుర్తింపుగా ఎల్లంపల్లి ప్రాజెక్టుకు శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుగా నామకరణం చేయడం జరిగిందని తెలిపారు. శ్రీపాదరావు వారసుడిగా



రాజకీయాల్లో అడుగిడిన మంత్రివర్యులు శ్రీధర్ బాబు కూడా రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేస్తూ, పరిశ్రమల స్థాపనకు లక్షల కోట్ల రూపాయల విదేశీ పెట్టుబడులు తీసుకువచ్చి తండ్రికి తగ్గ తనయుడిగా పేరు తెచ్చుకున్నారని మేయర్ అన్నారు. వారిని ఆదర్శంగా తీసుకొని రామగుండంలో తమ పాలన కొనసాగుతుందని స్పష్టం చేశారు .ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, నగరపాలక సంస్థ ఎస్.ఈ. గురువీర, ఈ.ఈ. రామన్, డిప్యూటీ కమిషనర్ నాయిని వెంకటస్వామి, నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.అంతకు ముందు గోదావరిఖని బస్ స్టాండ్ ఎదుట ఉన్న శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.

# పినపాక నియోజకవర్గంలో పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను తక్షణమే నిరుపేదలకు కేటాయించాలి. మాజీ జెడ్పిటిసి పాల్వంచ దుర్గ డిమాండ్

- **సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేత.**



**మణుగూరు. మార్చి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ వారి కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి పాల్వంచ దుర్గ జిల్లా కలెక్టర్ అంకిత్ కి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పినపాక నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో అనేక ఇళ్లు మంజూరై పూర్తి అయినప్పటికీ, చాలా ఇళ్లు ఇంకా పంపిణీ చేయకుండా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.

మండలాల వారీగా వివరాలు:

బూర్గంపాడు మండలం: 206 ఇళ్లు మంజూరు కాగా, 147 పంపిణీ చేశారు. 59 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

అశ్వాపురం మండలం: 330 ఇళ్లు మంజూరు కాగా, 88 మాత్రమే పంపిణీ చేశారు. 242 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

మణుగూరు మండలం: 300 ఇళ్లు మంజూరు కాగా, 200 పంపిణీ చేశారు. 100 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

పినపాక మండలం: 173 ఇళ్లు మంజూరు కాగా, 120 పంపిణీ చేశారు. 53 ఇళ్లు పెండింగ్‌లో ఉన్నాయి.

గుండాల మండలం: 320 ఇళ్లు మంజూరు కాగా, కేవలం 42 ఇళ్లు మాత్రమే పంపిణీ చేశారు. మిగిలినవి ఇంకా ఇవ్వలేదు.

పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు కేటాయించకుండా నిరుపయోగంగా ఉంచడం వల్ల అనేకమంది నిరుపేదలు ఇల్లు లేక ఎండలో ఎండి, వానలో తడిసి, చలిలో వణుకుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

అలాగే గతంలో పినపాక నియోజకవర్గంలో గోదావరి వరదల వల్ల ఇళ్లు కోల్పోయిన బాధితులకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు కేటాయించకపోవడం దురదృష్టకరమని పేర్కొన్నారు. వెంటనే పూర్తి అయిన ఇళ్లను అర్హులైన నిరుపేదలకు పారదర్శకంగా పంపిణీ చేయాలని ఆమె జిల్లా అధికారులను కోరారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

- **నిరుపేదలకు గృహ వసతి కల్పించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని వెల్లడి.**

**మణుగూరు. మార్చి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి జిల్లా,మణుగూరు మండలానికి చెందిన 14 మంది అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరి పత్రాలను పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అందజేశారు. పేదలకు గృహ వసతి కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యంతో ఈ పథకం అమలవుతోందని ఆయన తెలిపారు.

ఇందిరమ్మ ఇల్లు లభించడం ద్వారా లబ్ధిదారుల కుటుంబాలకు స్థిర నివాసం కలగడంతో పాటు వారి జీవన పరిస్థితులు మెరుగుపడుతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో MPO వెంకటేశ్వర్లు, DT రామారావు, హౌసింగ్ ఏఈ సంతోష్ కుమార్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, 14 టైర్ యూనియన్ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, సమితి సింగారం సర్పంచ్ కలబోయిన మాధవరావు, కట్టు మల్లారం సర్పంచ్ జగిడి ప్రసాద్, విప్పల సింగారం సర్పంచ్ పాల్వంచ రాములు,



గుట్ట మల్లారం సర్పంచ్ కారం పూజిత, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్, విప్పల సింగారం ఉపసర్పంచ్ గోరంట్ల కనకయ్య, గుట్ట మల్లారం ఉప సర్పంచ్, సాంబాయిగూడెం సర్పంచ్ చీడెం ఉషారాణి, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్, వార్డు సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పోలమూరి రాజు, రామ్ రెడ్డి, గుండగాని నాగేశ్వరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మణుగూరు మండలం లోని పలు గ్రామ పంచాయతీలలో నెలకొన్న సమస్యల పరిష్కారానికై ఎమ్మెల్యే గారికి వినతిపత్రాలు సమర్పించిన సర్పంచ్ & ఉప సర్పంచులు..

- **వివిధ శాఖలతో సమన్వయం చేసుకుని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ..**

**మణుగూరు. మార్చి 2 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లోని సమితిసింగారం, సాంబాయిగూడెం, గుట్ట మల్లారం గ్రామ పంచాయతీలకు చెందిన సర్పంచులు & ఉప సర్పంచులు మరియు వార్డు సభ్యులు కలిసి సోమవారం నాడు మణుగూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం (ప్రజాభవన్) లో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలసి తమ తమ పంచాయతీలలో నెలకొన్న సమస్యలు, ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల ను గురించి వారికి వివరించడం జరిగింది. సానుకూలంగా స్పందించిన పాయం తప్పకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయా శాఖలకు సంబంధించిన అధికారులతో సమన్వయం చేసుకుంటూ..వీలైనంత త్వరగా సమస్యలను పరిష్కరిద్దామని ప్రజలు ఎక్కడా ఇబ్బందులు పడకుండా తగు చర్యలు తీసుకోవాలని,ఏవిధమైన సమస్యలున్నా తన దృష్టికి తీసుకురావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజాప్రతినిధులకు తెలియచేశారు.

ఈ కార్యక్రమంలో సమితి సింగారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కలబోయిన



మాధవరావు, ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ సాంబాయిగూడెం సర్పంచ్ చిడెం ఉషారాణి, ఉప సర్పంచ్ పులిగిల్ల రమేష్ గుట్ట మల్లారం గ్రామ పంచాయతీ సర్పంచ్ కారం పూజిత, ఉప సర్పంచ్ కొమరం కిరణ్ మరియు అన్ని గ్రామ పంచాయతీల వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొన్నారు. తమ సమస్యలను శ్రద్ధగా విని, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు కు ప్రతినిధులు అందరూ కృతజ్ఞతలను తెలియచేశారు.



# రామప్ప దేవాలయం ను సందర్శించిన ఫారెస్ట్ అధికారులు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయం ను సోమవారం ఐజిఎఫ్ డాక్టర్ త్రినాధ్ కుమార్, సిసిఎఫ్ ప్రభాకర్ సందర్శించారు. ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ లు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు చేసి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం గురించి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్ వారికి వివరించారు. వారి వెంట ములుగు డిఎఫ్ వో రాహుల్ కిషన్ జాదవ్, భూపాలపల్లి డిఎఫ్ వో నవీన్ రెడ్డి ,ఎఫ్డి వో సత్యయ్య, ఎఫ్ బి వో కిషన్, టూరిస్ట్ పోలీస్ అరుణ్, తథితరులు ఉన్నారు.



# ఆదివాసీలసమస్యలు పరిస్కారమె లక్షం,,!!

- **ఏజెన్సీలో ఆదివాసీలు చైతన్యం కావాలి,,,**
- **ఐఖ్యపోరాటాలతోనె సమ స్యలు పరిస్కారం,,,**
- **ములుగు జిల్లా కాంగ్రెసుసీని యర్ నేత మడెపూర్ణిమ,,,**

**ఏటూరునాగారం క్రైం డిడి9 వార్త మార్చి 02**

ఏజెన్సీలోని ఆదివాసీల సమస్యలు పరిస్కారమె లక్షంగా పర్యటిస్తున్నారు ములుగు జిల్లా కాంగ్రెసుపార్టీ సీనియర్ నాయకురాలు మడెపూర్ణిమ ఏజెన్సీలొని గోవ్దరావుపేట,, తా డ్వా యి , , ఏ టూ రు నా గా రం మంగపేట మండలాల్లోని గ్రామాలలొ పర్యటించారు గిరిజన గ్రామాలలొ జరుగుతున్న పలుశుభకార్యాలకు హజరయ్యారు, అంతేకాకుండా పంబాపురంలొని మేడారం ట్రస్టుబొర్టు మాజిచైర్మెన్ నాలికన్నయ్య మాతృవియెగం చెందారు కుటుంబాన్ని సందర్సించి పరమార్సించారు, అదెవిధంగా తాడ్వాయి ఎస్టికాలనికి చెంది ఈసం సమ్మయ్య ఆదిలక్ష్మి కూతురు శారీపంక్షన్ కుహజరయ్యారు, అదెవిధంగా మంగపేటమండలం,, గోవ్దరావుపేటలొ పర్యటించారు గిరిజనప్రజలను కలుసుకుని అభివృద్ధి పనులపై చర్చించారు,,ఈసందర్భంగా ఆమెమాట్లాడుతు ఆదివాసీలు చైతన్యం అయినప్పడె సమస్యలను పరిస్కరించుకోగలని సూచించారు అంతెకాకుండా స్తానికంగా నెలకున్న వెనకబడిన సమస్యలు పరస్కారం అయెదిశగా అదికారుల దృష్టికి తీసుకెల్లాలన్నారు, తరాలు మారిన ఆరివాసీలు మారాలని పనులుసాదించుకున్నప్పుడె గ్రామాలు అభివృద్దిలోకి వస్తాయన్నారు కాంగ్రెసు సీనియర్ నాయకురాలు మడెపూర్ణిమ అందరిని కలుసుకుని యొగక్షేమాలు అడిగితెల్సుకున్నారు ఆదివాసీలంతా ఆడపడుసులు,,యువకులు వృద్దులు హర్షంవ్యక్తం చోశారు





## రక్తదాన శిబిరంను ప్రారంభించిన ములుగు నియోజకవర్గ టిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బడే నాగజ్యోతి గారు

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ప్రగల్లపల్లి గ్రామంలో మదర్ తెరిసా చారిటబుల్ ట్రస్ట్ మరియు చేయూత స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ జన్మనిస్తుంది రక్తదానం పునర్జన్మనిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగల్లపల్లి గ్రామస్థులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి కరాటే పోటీల్లో రాహుల్ విద్యార్థుల ప్రతిభ

**చర్ల, మార్చి 2 (డిడి 9 వార్త)**

చర్ల మండల కేంద్రంలోని రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం విద్యార్థులు జాతీయస్థాయి కరాటే పోటీల్లో అద్భుత ప్రతిభ కనబరిచారు. సుమన్ షోటోకాన్ కరాటే డో అండ్ స్పోర్ట్స్ అకాడమీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఆదివారం భద్రాచలంలో జరిగిన జాతీయ స్థాయి కరాటే పోటీల్లో ఆరుగురు రాహుల్ విద్యార్థులు సత్తా చాటారు .ఈ సందర్భంగా విద్యార్థులకు సోమవారం పాఠశాల ఆవరణలో ముఖ్య అతిథిగా విచ్చేసిన పాఠశాల వ్యవస్థాపకురాలు డాక్టర్ ప్రతిభ విద్యార్థులకు స్వయంగా బెల్టులను, ప్రశంసా పత్రాలను అందజేశారు .ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ డాక్టర్ డీఎన్ కుమార్, డాక్టర్ ప్రతిభ,ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టీవీపీసీ శాస్త్రీ లు కరాటే మాస్టర్ ముత్తు ( బ్లాక్ బెల్ట్, ఏడవ డాన్) ను, జాతీయ స్థాయిలో రాణించిన విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. జాతీయస్థాయిలో ప్రతిభ కనపరిచిన విద్యార్థులు ఎన్.లేక్యశ్రీ (5వ తరగతి) బ్రౌన్ బెల్ట్, కె. రీతన్య (4వ తరగతి) బ్లూ బెల్ట్ , కె.షణ్ముఖ (3వ తరగతి) బ్లూ బెల్ట్, వై.డమరుతి (5వ తరగతి) బ్లూ బెల్ట్ ,సహస్ర (5వ తరగతి)బ్లూ బెల్ట్, యశస్విని (5వ తరగతి) గ్రీన్ బెల్ట్. ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిభ మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయి ప్రమాణాలతో కరాటేలో రాణించడం గర్వకారణమని పేర్కొన్నారు. ఆత్మరక్షణ విద్యలతో పాటు చదువులోనూ విద్యార్థులు ముందుండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ వర్మరాజు, సీనియర్ ఉపాధ్యాయులు ఎంవీఎల్ నరసింహ రావు, బోసు బాబు, క్రాంతి కుమార్, శ్రీధర్ బాబు, ఆనంద్ మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# అన్మాండ్ కార్మికుల సమస్యలపై లంచ్ అవర్ నిరసన

- **ఎస్.ఈకి వినతిపత్రం అందజేత – విలీనం చేయాలంటూ డిమాండ్**



**గోవిందరావుపేట,మార్చి 2( డి డి 9 వార్త )**

తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర నాయకత్వం మరియు కంపెనీ అధ్యక్ష-కార్యదర్శుల పిలుపుమేరకు ములుగు జిల్లా అధ్యక్షుడు మాదాటి సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ములుగు సర్కిల్ కార్యాలయంలో లంచ్ అవర్ నిరసన కార్యక్రమం నిర్వహించారు.

నిరసన అనంతరం సర్కిల్ ఎస్.ఈ ఆనందం ని కలసి అన్మాండ్ కార్మికుల సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ, రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా అన్ని విధులు నిర్వర్తిస్తున్న అన్మాండ్ కార్మికులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారికి ట్రావెల్ అలవెన్స్ సౌకర్యం కల్పించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు.

2004లో అప్పటి భారత జాతీయ కాంగ్రెస్ ప్రభుత్వ కాలంలో 7,114 మందిని డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేసి కాంట్రాక్టు జూనియర్ లైన్మెన్‌లుగా గుర్తించిన విధంగానే, మిగిలిన 1,607 మంది అన్మాండ్ కార్మికులను కూడా కాంట్రాక్టు జూనియర్ లైన్మెన్‌లుగా డిపార్ట్‌మెంట్‌లో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు ఉపాధ్యక్షుడు దేవరకొండ రాజు, కార్యదర్శి పోతనవేణి సతీష్, మడి వేణు, గడ్డమీద శంకర్, గణేష్, సంజీవరెడ్డి, అశోక్, సంతోష్, అంజయ్య, సురేష్, రమేష్, సాయి తదితరులు పాల్గొన్నారు. ములుగు సర్కిల్ పరిధిలోని అన్మాండ్ కార్మికులు పెద్ద సంఖ్యలో హాజరై తమ ఐక్యతను ప్రదర్శించారు. అన్మాండ్ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని నాయకులు కోరారు.





## గోల్డెన్ ప్యాలెస్' స్టార్ హోటళ్లపై
# జీహెచ్ఎంసీ అధికారులు ఆకస్మిక తనిఖీలు

- **లోపాలు వెలుగులోకి**
- **ఫ్రిడ్జిలో నిల్వ ఉంచిన మాంసాహార పదార్థాలు స్వాధీనం**
- **ల్యాబ్ టెస్ట్ కోసం తరలింపు**
- **ల్యాబ్ నివేదిక ఆధారంగా హోటల్ యజమానులపై చర్యలు తప్పవు**
- **డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య**

**రాజేంద్రనగర్ మార్చి 02 డిడి 9వార్త**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని గోల్డెన్ ప్యాలేస్ హోటల్, అలాగే స్టార్ హోటల్ లను రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో ఫుడ్ ఇన్స్పెక్టర్ సౌమ్య రెడ్డి,ఇతర సిబ్బంది ఆకస్మికంగా తనిఖీ చేశారు.తనిఖీల సందర్భంగా గోల్డెన్ ప్యాలెస్,స్టార్ హోటల్ ల వంటగదులు పరిశుభ్రత లేని పరిస్థితిలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు.శుభ్రతా ప్రమాణాలు పాటించకపోవడం, చెత్త నిర్వహణలో లోపాలు ఉండడం వంటి అంశాలపై యాజమాన్యానికి పలు సూచనలు చేశారు.ఆహార నిల్వ విధానాలపై పరిశీలన జరిపినట్లు తెలిపారు.ఫ్రిడ్జ్‌లో నిల్వ ఉంచిన మాంసాహార పదార్థాలను అధికారులు సేకరించి ప్రయోగశాలకు పంపించారు. మాంసాహారంలో నాణ్యత లోపాలు ఉన్నట్లు ల్యాబ్ నివేదికలో తేలితే సంబంధిత హోటల్ యజమానులపై చట్టపరమైన చర్యలు తప్పవని డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య స్పష్టం చేశారు. అలాగే వంటగదిలో విద్యుత్ మీటర్, ఫ్యూజ్ బాక్స్‌లు ఏర్పాటు చేయడం ప్రమాదకరమని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.


తనిఖీల సమయంలో గోల్డెన్ ప్యాలెస్ హోటల్ యజమాని అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకున్నట్లు సమాచారం.ప్రజల ఆరోగ్యంతో ఎటువంటి రాజీ ఉండదని అధికారులు తేల్చిచెప్పారు.

# విద్యుత్ ఘాతకంతో పారిశుద్ధ కార్మికుడి ఇల్లు దగ్ధం

- **పసర అభ్యుదయ కాలనీలో ఘటన – సామగ్రి, పత్రాలు పూర్తిగా నష్టం**

**గోవిందరావుపేట, మార్చి 2 ( డి డి 9 వార్త)**

పసర గ్రామపంచాయతీకి చెందిన పారిశుద్ధ కార్మికుడు తిక్క రవి ఇంట్లో ఆదివారం అర్ధరాత్రి విద్యుత్ ఘాతకం సంభవించి అగ్ని ప్రమాదం జరిగింది. ఈ ఘటన పసర అభ్యుదయ కాలనీలో చోటుచేసుకుంది. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగినట్లు స్థానికులు తెలిపారు. అగ్నికి ఆహుతైన ఇంట్లో ఉన్న ఫ్రిడ్జ్, కూలర్, టీవీతో పాటు ముఖ్యమైన పత్రాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. అగ్ని ప్రమాదం సమయంలో కుటుంబ సభ్యులు బయటకు రావడంతో ప్రాణనష్టం తప్పింది.సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే మంటలను అదుపు చేసే ప్రయత్నం చేశారు. అయితే అప్పటికే ఇంట్లోని గృహోపకరణాలు పూర్తిగా కాలిపోయాయి. ఈ ఘటనతో బాధిత కుటుంబం తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తోంది. ప్రభుత్వం స్పందించి నష్టపోయిన కుటుంబానికి తక్షణ సహాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు.





## సెయింట్ మేరీస్,స్కూల్లో హోలీ సంబరాలు – టెన్త్ విద్యార్థులకు ఘన వీడ్కోలు

**గోవిందరావుపేట, మార్చి 2 (డి డి 9వార్త )**

పసర గ్రామంలోని సెయింట్ మేరీస్, స్కూల్ లో సోమవారం హోలీ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. కరస్పాండెంట్ స్టీఫెన్ రెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ కార్యక్రమం రంగుల కాంతులతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం రంగులు చల్లి హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పండుగ ప్రాముఖ్యతను వివరించి, స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించుకోవాలని పాఠశాల యాజమాన్యం సూచించింది. విద్యార్థులకు మిఠాయిలు పంచిపెట్టి వేడుకలను మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దారు.

అదే సందర్భంగా టెన్త్ క్లాస్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు భవిష్యత్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తమ పాఠశాల అనుభవాలను పంచుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. హోలీ సంబరాలు, వీడ్కోలు కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణం ఆనందం-మేళవింపుగా మారింది.





## ఫుట్‌పాత్‌లపై వాటర్ ట్యాంకర్ల అడ్డగోలు పార్కింగ్

- **పాదాచారుల ప్రాణాలకు ముప్పు**
- **పరిరక్షణ ఆదేశాలు కాగితాలకే పరిమితమా?**

**రాజేంద్రనగర్ మార్చి 02డిడి 9వార్త**

సర్కిల్ పరిధిలోని వాటర్ ఫిల్టర్ బెడ్ సమీపంలో ఫుట్‌పాత్‌లపై వాటర్ ట్యాంకర్లు అడ్డగోలుగా పార్క్ చేయడంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. పాదాచారుల కోసం నిర్మించిన ఫుట్‌పాత్‌లు భారీ వాహనాల నిల్వ స్థలాలుగా మారిపోవడంతో ప్రజలు రోడ్డుపై నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది.

వృద్ధులు, మహిళలు, చిన్నారులు రద్దీ రోడ్డుపైకి దిగాల్సి రావడం ప్రమాదాలకు ఆహ్వానం పలుకుతోంది. ఫుట్‌పాత్‌లను పరిరక్షిస్తామని, ఆక్రమణలు సహించబోమని అధికారుల నుంచి పదేపదే ప్రకటనలు వస్తున్నప్పటికీ, ప్రాత్యక్షంగా మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపిస్తోంది.రద్దీ రోడ్డుపై ఇలా ఇష్టానుసారంగా వాటర్ ట్యాంకర్లను పార్కింగ్ చేయడంతో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందికరంగా మారిందని అంటున్నారు.

ఫుట్‌పాత్‌లపై అడ్డగోలు పార్కింగ్ కొనసాగుతుండటం అధికారుల నిర్లక్ష్యానికే నిదర్శనమని ప్రజలు విమర్శిస్తున్నారు.

ఇప్పటికైనా ట్రాఫిక్, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి, ఫుట్‌పాత్‌లను పాదాచారులకు తిరిగి అందించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఎలాంటి ప్రమాదం జరగక ముందే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.లేదంటే ఏదైనా ప్రమాదం జరిగితే ఆయా శాఖల అధికారులే భాద్యత వహించాల్సి వస్తదని హెచ్చరిస్తున్నారు.



## ప్రజా నాయకుడికి కాంగ్రెస్ ఘన నివాళులు – శ్రీపాదరావు జయంతి వేడుకలు

- **శ్రీపాదరావు ఆశయాలే కాంగ్రెస్ మార్గదర్శకం**
- **కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్**
- **89వ జయంతి సందర్భంగా గోదావరిఖనిలో పార్టీ నేతల ఘన నివాళులు**

**డిడి9 వార్త / రామగుండం మార్చి 02:**

మాజీ శాసనసభ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు గారి 89వ జయంతిని పురస్కరించుకొని గోదావరిఖని బస్టాండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 49వ డివిజన్ కార్పొరేటర్ సాగి సంతోష్ కుమార్, నగర మేయర్ మహంకాళి స్వామితో కలిసి పాల్గొని శ్రీపాదరావు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. శ్రీపాదరావు గారు ప్రజాసేవలో అజాత శత్రువుగా, అభివృద్ధి ప్రదాతగా చిరస్మరణీయులుగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామగుండం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొంతల రాజేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానంతోనే ప్రాణదానం: బడే నాగజ్యోతి

- **ప్రగళ్ళపల్లి గ్రామంలో రక్తదాన శిబిరం**
- **పాల్గొన్న సర్పంచ్ మడకం సుభద్ర, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు**

**వాజేడు, మార్చి 2 డిడి9 వార్త**

"అమ్మ జన్మనిస్తే.. మనం చేసే రక్తదానం మరొకరికి పునర్జన్మనిస్తుంది" అని బిఆర్ఎస్ ములుగు జిల్లా ఇంచార్జి బడే నాగజ్యోతి అన్నారు. సోమవారం వాజేడు మండలం ప్రగల్లపల్లి గ్రామంలోని శివాలయం వద్ద మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్, చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ, మరియు దూలపురం అటవీశాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ రక్తదాన శిబిరాన్ని ఆమె రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ మడకం సుభద్రతో కలిసి నాగజ్యోతి మాట్లాడుతూ, సమాజంలో నేటికీ రక్తం అందక ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం విచారకరమని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యవసర స్థితిలో ఉన్నవారికి రక్తం అందించి ప్రాణాలు కాపాడటం కంటే మించిన సేవ లేదని కొనియాడారు. మారుమూల ప్రాంతాల్లో యువతకు రక్తదానంపై అవగాహన కల్పించేందుకు ఇలాంటి శిబిరాలు నిర్వహించడం అభినందనీయమని, ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

తలసేమియా బాధితులకు అండగా నిలవాలి: కొప్పుల మురళి

మదర్ థెరిస్సా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కొప్పుల మురళి మాట్లాడుతూ,



గర్భిణీ స్త్రీలతో పాటు తలసేమియా, సికెల్ సెల్ అనీమియా వ్యాధులతో బాధపడే వారు ప్రతి నెలా రక్తం ఎక్కించుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అటువంటి వారికి సకాలంలో రక్తం అందక ఇబ్బంది పడకూడదనే లక్ష్యంతోనే ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఆరోగ్యవంతులైన యువత రక్తదానాన్ని ఒక బాధ్యతగా తీసుకోవాలని కోరారు. రక్తదాన శిబిరంలో 23 మంది రక్తదానం చేశారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పూసం నరేష్ కుమార్, దూలాపురం రేంజ్ ఆఫీసర్ బాలకృష్ణ, బీట్ ఆఫీసర్ సంతోష్, ఆదిలక్ష్మి, లలిత, విజయ్ సూర్య, చేయూత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు చిడమ్ అయ్యప్ప మరియు సంస్థ సిబ్బంది, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రమాదాల నివారణకు సినిమా హాల్ సెంటర్ వద్ద రింగ్ ఏర్పాటు చేయండి

- **ప్రజాపాలనలో సిపిఎం గ్రామ శాఖ దరఖాస్తు**

**బోనకల్,మార్చ్ 2,(డీడీ9 వార్త):**

మండల కేంద్రంలోని సినిమా హాల్ సెంటర్లో ప్రమాదాల నివారణకు రింగ్ ఏర్పాటు చేయాలని బోనకల్ సిపిఎం గ్రామ శాఖ నాయకులు ప్రజా పాలనలో అధికారులకు దరఖాస్తు అందజేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సినిమా హాల్ సెంటర్ వద్ద నిత్యం వాహనాల రద్దీ, వ్యాపార కూడలి కావడం చేత, మూడు రోడ్లు ఒకే చోట కలిసే జంక్షన్ అవడంతో ఇక్కడ నిత్యం రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది గాయాల పాలవుతున్నారని, ఈ చౌరస్తాలో ఇప్పటివరకు వాహన ప్రమాదాల వలన ఇద్దరు మరణించారని కావున వెంటనే సంబంధిత అధికారులు మరో ప్రమాదం జరగకముందే ప్రమాదాల నివారణకు రింగ్ లేదా డివైడర్ కానీ స్పీడ్ బేకర్ ఏర్పాటు చేయాలని అధికారులను కోరడం జరిగింది, ఇవ్వడం జరిగింది. ప్రజా పాలనలో దరఖాస్తు అందజేసిన వారిలో సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తెల్లాకుల శ్రీనివాసరావు,పార్టీ సీనియర్ నాయకులు గుగులోతు పంతు,మండల



కమిటీ సభ్యులు దొండపాటి సత్యనారాయణ, బోనకల్ 11వ వార్డు నెంబర్ ఉప్పర శ్రీను, రావి నూతల 7వ వార్డు నెంబర్ ఎరగాని నాగరాజు, పార్టీ నాయకులు గద్దె రామారావు, గడ్డికొప్పుల పుల్లయ్య తదితరులు ఉన్నారు.



## భారతీ విద్యానికేతన్ హై స్కూల్లో హోలీ సంబరాలు..

**మార్చి 02 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో గల భారతి విద్యానికేతన్ హై స్కూల్లో సోమవారం హోలీ వేడుకలను ఉత్సాహభరితంగా నిర్వహించారు. కరస్పాండెంట్ బెజ్జని సుజాత ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమం రంగుల కాంతులతో కళకళలాడింది. విద్యార్థులు, ఉపాధ్యాయులు పరస్పరం రంగులు చల్లి హోలీ పండుగను ఆనందంగా జరుపుకున్నారు. పండుగ ప్రాముఖ్యతను వివరించి స్నేహభావం మరియు ఐక్యతను పెంపొందించుకోవాలని పాఠశాల యాజమాన్యం పిల్లలకు సూచించింది. విద్యార్థులకు మిఠాయిలు పంచి వేడుకలను మరింత ఉత్సాహంగా తీర్చిదిద్దారు. హోలీ సంబరాల కార్యక్రమంతో పాఠశాల ప్రాంగణం పిల్లల కేరింతలతో ఆనందంగా మారింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఎగ్జిబిషన్ ఏర్పాట్లలో విషాదం.. ఒరిస్సా కార్మికుడు మృతి

**మార్చి 2 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో జరగబోయే వెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా వ్యాపారస్తులు ఎగ్జిబిషన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ క్రమంలో ఎగ్జిబిషన్ పనులు నిర్వహిస్తున్న సమయంలో ప్రమాదవశాస్తు.. హపీ నాయక్ (22) తండ్రి కుసుధర్ నాయక్ ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కార్మికుడు ఎత్తైన ప్రదేశం నుంచి కింద పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతనికి తీవ్ర గాయాలయ్యాయి గాయపడిన హ్యాపీ నాయకులు తోటి సహచరులు వెంటనే స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా వైద్యులు పరిశీలించి అతని మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఈ ఘటనపై స్థానిక ఎస్సై కొప్పుల తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. కల్యాణ మహోత్సవం ఏర్పాట్లలో చోటుచేసుకున్న ఈ విషాద సంఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.



### ఎస్సీ స్మశాన వాటిక ఆక్రమణ పై

## జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం

- **వినతి పత్రం అందజేసిన సర్పంచ్ మంద కరుణ**

**బోనకల్,మార్చి 02, (డీడీ9 వార్త):** మండల పరిధిలో గోవిందపురం ఎల్ గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో సోమవారం ఖమ్మం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్,కు దళిత స్మశాన వాటిక ఆక్రమణకు గురైనదని స్మశాన వాటిక నుంచి అడ్డంగా దారులు తీశారని స్మశాన వాటికకు అద్దులు గుర్తించాలని గతంలో తాసిల్దార్ కు వినతి పత్రం కూడా అందజేశామని విషయాన్ని తాసిల్దార్ రమాదేవి స్పందించలేదని వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు.సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్, మాట్లాడుతూ వెంటనే స్పందించి స్మశాన వాటిక సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ పార్టీ నాయకులు ఇరుగు జానేష్, పదో వార్డు మెంబర్ ముత్తారం రవి, ముత్తరపు దేవస్వామి, ముత్తరపు చందు, ఇరుగు ఏసుపాదం, మంద సత్యానందం, కొత్తపల్లి జాను, తదితరులు పాల్గొన్నారు.

### హోలీ పండగ పర్వదిన శుభాకాంక్షలు

## తెలిపిన సామాజిక కార్యకర్త కర్నే రవి

**మణుగూరు. మార్చి 2 (డి డి 9వార్త)**

పినపాక నియోజకవర్గం ప్రజలందరికీ హోలీ పండగ సందర్భంగా సామాజిక కార్యకర్త, న్యాయవాది కర్నే రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హోలీ పండుగ స్నేహభావం, ఐక్యత, ఆనందానికి ప్రతీక అని తెలిపారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం పెంపొందాలని, ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అందరూ సురక్షితంగా, ఆనందంగా హోలీ వేడుకలను జరుపుకోవాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా ఆయన కొన్ని జాగ్రత్తలను సూచించారు. హోలీ పండుగ ఆనందంగా సాగాలంటే తప్పకుండా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి అని కృత్రిమ (రసాయన) రంగుల జోలికి అసలు వెళ్లకూడదనీ, వీటివల్ల కళ్ళు, జుట్టు, చర్మం దెబ్బతినే ప్రమాదం ఉందని అన్నారు.

సహజ రంగులను మాత్రమే ఉపయోగించడం మంచిది అని కళ్ళకు రంగు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ పేర్కొన్నారు.చిన్నారులు పెద్దల పర్యవేక్షణలోనే రంగులతో ఆడాలి. యువత పిల్లలు పెద్దలు హోలీ పండుగ సందర్భంగా గోదావరి స్థానాలకు వెళ్లి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దని ఆయన సూచించారు.

అందరమూ కలిసి సంతోషంగా, సురక్షితంగా హోలీ పండగను జరుపుకుందాం! అని అభిలషించారు.

